

గరికపాటి రాజారావుకు నివాళి

ప్రజాశక్తి నెల్లూరు : గరికపాటి రాజారావు కళా రంగం ద్వారా ప్రజలను చైతన్యపరిచారని ప్రజానాట్యమండలి నాయకులు పేర్కొన్నారు. గరికాపాటి రాజారావు 61వ వర్ధంతి సభ ఆదివారం ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో జరిగింది. ఈ సందర్భంగా గరికపాటి రాజారావు చిత్రపటానికి ప్రజానాట్య మండలి నాయకులు సూర్య నారాయణ, పాటలు శీనయ్య పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ప్రజానాట్య మండలి జిల్లా బాధ్యులు పి. విజయ్ కుమార్, పాటల శీనయ్య,, పిట్ల సూర్య నారాయణ,17 డివిజన్ సిపిఎం డివిజన్ కార్యదర్శి కట్టా సతీష్,15 వ డివిజన్ కార్యదర్శి అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి కె. పెంచల్, వెంకటేశ్వర్లు, గంగాధరు తదితరులు గరికపాటి రాజారావు కళారంగం ద్వారా ప్రజలను చైతన్యపరిచిన తీరును వివరించారు. మాట్లాడుతూ గరికపాటి రాజారావు సేవలను కొనియాడారు. 17 వ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

గరికపాటి రాజారావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

వరుస చోరీలతో జనం బెంబేలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల పట్టపగలు చోరీలు జరగడం ఎక్కువైంది. దొంగలు ఇలా వచ్చి, అలా పని దోచుకుని వెళ్లిపోతున్నారు. రాత్రి సమయంలో దొంగతనాలు రిస్కుతో కూడుకొందని భావించారో ఏమో తెలియదు గానీ పగటి పూట దొంగతనాలకే దొంగలు మొగ్గు చూపు తున్నారు. పట్టపగలు జరుగుతున్న వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలోని ఇస్కపాలెం గ్రా మంలో పట్టపగలు జరుగుతున్న చో రీలే ఇందుకు నిదర్శనం.

ఇస్కపాలెం దళి తవాడ ప్రాంతంలో నివాసముంటున్న కొరివి సుధా అనే వ్యక్తి ఇంట్లో పది రోజుల కింద దొంగలు పడ్డారు. పట్టపగలు సుమారు రూ. 30 వేల విలువ గలిగిన 5 సవర్ల బంగారు ఆభరణాలను దొంగలు దొంగిలించుకొ ని వెళ్లిన విషయం తెలిసిందే. దొంగలు చీరల కింద పెట్టి న తాళాలు తీసుకొని బీరువాలో ఉన్న డబ్బు, బంగారు నగలు దోచుకెళ్లారు. దీంతో జరిగిన చోరీ ఘటనపై బాధితుడు సుధా పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు విచారణ కూడా చేపట్టారు. ఈ చోరీ పై కేసు నమోదు చేసుకుని పోలీస్ జగిలాలను రప్పిస్తున్నట్లు పోలీసులు చెప్పినట్లు బాధితుడు సుధా చెబుతున్నాడు. అయితే చోరీ జరిగి పది రోజులు దాటిపోయినా ఇప్పటి వరకు జగిలాలు వచ్చిన దాఖలాలు లేవు. గత రెండు రోజుల నుంచి ఇదే గ్రామంలో పలువు రు ఇళ్లలో పట్టపగలు గ్యాస్ సిలిండర్లు మాయం అ య్యాయి. దాంతో పట్టపగలు జరుగుతున్న చోరీ లతో ప్ర జలు బెంబేలెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి పట ్టపగలు చోరీలకు పాల్పడుతున్న దొంగల భరతం ప ట్టాలని అటు బాధితులు, ఇటు గ్రామస్తులు

చోరీ జరిగిన దృశ్యం (ఫైల్)

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ

పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నెల్లూరు :రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్‌లో పార్కు అభివద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆదివారం మహాత్మా గాంధీ నగర్ ప్రాంతంలో అభివద్ధి పనులకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పదికాలాల పాటు ఈ పార్కులు ప్రజలకు ఉపయోగ పడాలంటే స్థానికుల భాగస్వామ్యం అవసరమని, కులాలకు మతాలకు పార్టీల కతీతంగా అభివద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్థానిక ఎంఎల్‌ఎగా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కోటంరెడ్డి తెలిపారు. గాంధీనగర్ చుట్టుపక్కల వందల కుటుంబాలకు ఈ పార్క్ ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుందన్నారు.45 రోజుల్లో ఈ పార్కును పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు .రాబోయే రోజుల్లో ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో మరిన్ని పార్కులు అభివద్ధి చేస్తాం ప్రజలకు కావాల్సిన అన్ని వసతులతో పార్కులు అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

నూతన బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఆర్‌టిసి డిపోకు కొత్తగా కేటాయించిన 3 సూపర్ లగ్జరీ సర్వీసులను ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన బస్సును స్వయంగా కొంత దూరం డ్రైవ్ చేశారు. అనంతరం డిపో నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా తిరిగి డిపో వరకు బస్సులను ట్రయిల్ రన్ నిర్వహించగా... ఎమ్మెల్యేతో పాటు అధికారులు, టిడిపి నాయకులు అందులో ప్రయా ణించారు. ఈ మూడు బస్సు సర్వీసులను కందుకూరు - హైదరాబాద్ మధ్య నడపనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ల నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకువచ్చారు. ఆర్‌టిసి గ్యారేజ్, బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్నచోట సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. కోవూరురోడ్డు వైపు నుంచి డ్రెయినేజీ వాటర్ బస్టాండ్ లోపలికి చేరుతోందని, అ లీకేజీ ను అరికట్టాలని కోరారు. మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక రూము నిర్మించాలన్నారు. విజయవాడ, వైజాగ్, బెంగుళూరుకు బస్సు సర్వీసులు పెంచాలని, ఒంగోలు వెళ్లే టూస్టార్ సర్వీసులను అదనంగా నడపాలని యూనియన్ల నేతలు ఎంఎల్‌ఎను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యలన్నీ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామినిచ్చారు. డిపో ఇన్చార్జ్ మేనేజర్ శ్రీనివాసరావు, సీఐ ప్రసాద్, ఎంఎఫ్ రాజి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలక పాటి మధు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకష్ణ, ముచ్చు వేణు, పులి నాగరాజు, మేడా మల్లికార్జున, వడ్డెళ్ళ రవిచంద్ర ఉన్నారు.

బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - నెల్లూరు

పొదిలి పోలీస్టేషన్ పరిధిలో దొంగతనాలు చేసి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్ పి జి కృష్ణకాంత్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో వివరాలు వెల్లడించారు.

ఈనెల 7న పట్టణంలోని పెద్ద బజారులో ఉన్నటువంటి అనుముల శెట్టి శ్రీకాంత్‌కు చెందిన గాయత్రి బంగారు బంగారు షాపులో 522 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు కేసు నమోదైంది. మూడు కిరాణా షాపుల్లో తాళాలు పగలగొట్టి నగదు చోరీకి పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయి. పోలీసుల దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌లు దర్యాప్తు అనంతరం బంగారు షాప్ యజమాని తన షాపులోని వస్తువులను చెక్ చేసుకున్నాడు. షాపులో మొత్తం 760గ్రాములు అపహరించినట్లు నిర్ధారించు కున్నాడు. ఫిర్యాదు మేరకు కందుకూరు టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేరాలతో సంబంధం ఉన్న ఒక బాల నేరస్తుడు, సీతారాం పురం ప్రాంతానికి చెందిన ఎం బాల నారాయణలను అరెస్టు చేసి విచారణ చేపట్టారు. వారి నుంచి బంగారు నగలు 760 గ్రాములు, రూ. 3.18 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. రికవరీ చేసిన సొత్తువిలువ సుమారు రూ.56 లక్షల ఉటుందని తెలిపారు. కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన కందుకూరు. సిఐ కె. వెంకటేశ్వరరావు, కందుకూరు రూరల్ ఎస్ ఐ బి బి మహేంద్ర నాయక్, క్లూస్ టీం ఎస్ ఐ వి.బ్రహ్మయ్య, కాని స్టేబుల్ జి. హరిబాబు, బి.రవితేజ నెల్లూరు సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కానిస్టేబుల్ విజయ బాబు, ఎస్.కె. మహబూబ్ బాషా,ఏ కిషోర్ బాబు, సైబర్ వింగ్ సిబ్బందిని అభినం దించి, ప్రశంసా పత్రాలు నగదు రివార్డ్‌లు అందజేసినట్లు ఎస్‌పి తెలిపారు.

రికవరీ చేసిన సొత్తు వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

నిమజ్జనం ప్రదేశాల్లో పరిశీలన

ప్రజాశక్తి -ఉలవపాడు :

వినాయక చవితి సందర్భంగా వినాయకుడి నిమజ్జనం జరుగు ప్రదేశాలను శుక్రవారం కందుకూరు డిఎస్‌పి, సి.ఐ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఉలవపాడు మండలంలోని రామాయపట్నం, అలగయ పాలెం గ్రామాలన సముద్రతీరాలను వారు సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. సముద్ర తీర ప్రాంతంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తగు చర్యలు గురించి చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. స్థానికులతో మాట్లాడారు. ఉలవపాడు ఎస్సై అంకమ్మ ,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

ఎంఎల్‌ఎ 'ఇంటూరి' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పెద్దబజారులో శనివారం రాత్రి ఒంటిగంట సమయంలో నాలుగు షాపుల్లో చోరీలు జరిగాయి. గాయత్రి జువెలర్స్ షట్టర్ పగులగొట్టి లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేశారు. పక్కన రెండు పచారీ షాపులు,రాజా రైస్ ట్రేడర్స్ లోనూ దొంగతనం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆయా షాపులను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తమ కష్టార్జితమైన సొమ్ము దొంగల పాలైందని జ్యూవెలర్స్ యజమాని అనుమాల శెట్టి శ్రీకాంత్ దంపతులు ఎంఎల్‌ఎ ఎదుట బోరున విలపించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పిన ఎంఎల్‌ఎ తప్పక న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దొంగతనం జరిగిన తీరు, సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దశ్యాలు, చోరీకి గురైన ఆభరణాలు, నగదు వివరాల గురించి పోలీసు అధికారులు ఎంఎల్‌ఎ వివరించారు. సీసీ కెమెరాలు, టెక్నాలజీ ఆధారంగా త్వరగా దొంగలను పట్టుకోవాలని డి.ఎస్.పి, సీఐ, ఎస్‌ఐ లను ఎమ్మెల్యే కొరారు. ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టిచర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్, గుర్రం అల్లూరయ్య, కోటా నరసింహం, సుధాకర్ , పబ్బిశెటి వరద రాజా ఉన్నారు.

'ఇంటూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు లో గాయిత్రి జ్యూవెల్లరీ షాపులో జరిగిన దొంతనము కేసు ను కందుకూరు పోలీసు లు ఛేధించిన 24గంటలలో దొంగని పట్టుకొని రికవరీ చేయడంపై హర్షం వ్యక్తమైంది. కందుకూరు పోలీసులకు కందుకూరు విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అద్యక్షుడు పడకండ్ల ప్రసాద్ అభినందనలు తెలిపారు. .కందుకూరు ఎంయల్ఎఇంటూరి నాగేశ్వరావు దగ్గర ఉండి డిపార్ట్ మెంట్ ద్వార 24గంటలో రికవరీ చేయించడం అభినందించదగ్గ విషయమన్నారు.ఎంఎల్ఎకు ప్రత్యేకంగా అభినందనలు తెలపుతున్నట్లు తెలిపారు..

వరద బాధితులకు చేయూత

రూ. 10 లక్షలు అందజేసిన పారిశ్రామికవేత్త 'కోటపాటి'

ప్రజాశక్తి - కందుకూరు.

బుడమేరు వరద ముంపుతో విజయవాడ నగర ప్రజలు విలవిలలాడుతున్న విషయం పాఠకులకు విదితమే.ఈ నేపథ్యంలో కనిగిరి, కందుకూరు పరిసర ప్రాంతాలలో టిడిపి అగ్ర నాయకుడిగా అందరికీ సుపరిచితులై పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు వరద ముంపులో అల్లాడుతున్న బాధితులకు సహాయార్థం దాతృత్వాన్ని చాటుకున్నారు. గత నాలుగైదు రోజులుగా విజయవాడలోనే మకాం వేసిన కోటపాటి వరద బాధితులకు తన వంతు సహాయం చేయడమే కాకుండా బాధితులకు అందాల్సిన సేవా కార్యక్రమాలను అక్కడే ఉండి పర్యవేక్షించారు. ఎక్కడ, ఎవరికి, ఎలాంటి విపత్తు సంభవించినా వెంటనే స్పందించే గుణం ఉన్న కోటపాటి జనార్దన్ రావు రూ10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి అందజేశారు. ఆయన వెంట ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్ పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కాంట్రాక్టర్లు విరాళం రూ. లక్ష

విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన బాధిత ప్రజలకు సాయమం దించేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. మొత్తం రూ. లక్ష రూపాయల విరాళాన్ని, చెక్కు రూపంలో కందుకూరు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకి ఆదివారం అందజేశారు. .నల్లూరి సుబ్బారావు, రావూరి రామ కోటయ్య, గడ్డం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకట్రావు, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెట్లూరి సుబ్బారావు, గొంది నరసింగరావు, పొడపాటి నాగేశ్వరరావు 10 వేలు రూపాయలు చొప్పున విరాళం ఇచ్చారు. కంద్రా నరసయ్య, రావి శ్రీనులు 5 వేలు చొప్పున సాయం అందించారు. వీరందరిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు అభినందించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు డి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు రూ. 10 లక్షల చెక్కు అందజేస్తున్న కోటపాటి జనార్ధన్

ప్రణవి హాస్పిటల్ సాయం..

కందుకూరు ప్రణవి చిన్నపిల్లల ,కంటి హాస్పిటల్ డాక్టర్ కె.నవీన్ కుమార్, డాక్టర్ నల్లూరి ప్రశాంతి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ. 50 వేల చెక్కును ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు ఆది వారం అందజేశారు. ఎంఎల్‌ఎ వారిని అభినందించారు.

ఇంటూరి ద్వారా వరద బాధితులకు సాయం అందజేస్తున్న కాంట్రాక్టర్లు


ఎంఎల్‌ఎకు చెక్కు అందజేస్తున్న డాక్టర్లు నవీన్ కుమార్,నల్లూరి ప్రశాంతి

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నూరు శాతం అక్షరాస్యతకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జిల్లాలో నూరు శాతం అక్షరాస్యతకు కృషి చేయాలని వయోజన విద్య డైప్యూటీ డైరె క్టర్ అజాద్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం తోటపల్లిగూడూరు మం డలం కోడూరు పంచాయతీ చెన్నప ల్లిపాలెం హైస్కూల్ లో జిల్లా వయో జన విద్య ఆధ్వర్యంలో 58వ అంత ర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఫణి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ అజాద్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రూ. 3 కోట్ల బడ్జెట్ తో నెల్లూరు జిల్లా మొత్తం నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే బాధ్యత నూతన కలెక్ట ర్ ఆనంద్ తీసుకున్నారన్నారు. ప్రజ లందరూ నూరు శాతం అక్షరాస్యత సాధించేందుకు అందరూ సహకరిం చాలని ఆయన కోరారు. ఈ సంద ర్భంగా అక్షరాస్యత ప్రాముఖ్యతను డిడి అజాద్ అహ్మద్ వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు లు, వయోజన విద్య జిల్లా అధికార సిబ్బంది, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు ప్లే కార్డులు చేతబట్టి గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. మహాలక్ష్మిపురం సెంటర్లో మానవహా రాన్ని ఏర్పాటుచేసి అక్షరాస్యత ప్రా ముఖ్యత తెలిపే నినాదాలతో మా రుమోగించారు. అంతర్జాతీయ అక్ష రాస్యత దినోత్సవాన్ని పురస్కరించు కొని చేపట్టిన గుర్రపు స్వారీ విశేషం గా ఆకట్టుకుంది. అక్షరాస్యత కార్యక్ర మానికి సహకరిస్తున్న భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు ఫణికుమార్ కు ప్ర శంసా పత్రం అందించి ఘనంగా స త్కరించారు..ఉ పసంచాలకులు యస్. యం ఆజాద్ ఎపిఒ మస్తాన్ రెడ్డి, ప్రభాకర్, పర్య వేక్షకులు పి రాజశేఖర్, కష్ణ, కిషో ర్, రామ కుమార్, ఓ నారాయణ రా వు, బాదుల్లా, అంకారావు, రమేష్ బాబు, ప్రధానోపాధ్యా యులు సాయి ప్రసాద్, మోహన్, రమణ ప్రసాద్, శ్రీ నివాస్ ప్రసాద్, పిడి నాగరాజు, విద్యా కమిటీ చైర్మన్ టాగూర్, వ యోజన విద్యసూపర్‌వైజర్లు రాజ శేఖర్, ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, శ్రీనివాసులు, హరిబాబు, లక్ష్మీ, ఊటుకూరు, అవినాష్, దేవ, రాజన్న, సునీల్ పాల్గొన్నారు.

బింధుమీనన్ ఫౌండేషన్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నెల్లూరు

పేదలకు న్యూరాలజీ వైద్య సేవలను ఉచితంగా అందజేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 12వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డాక్టర్ బింధు మీనన్ ఆధ్వర్యంలో రామ్మూర్తినగర్ లోని వారి కార్యాలయంలో వార్షికోత్సవ సభను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఫౌండేషన్ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య భద్రత విషయంలో ఫౌండేషన్ పేరుతో డాక్టర్ బింధు మీనన్ చేస్తున్న సేవలను కలెక్టర్ కొనియాడారు. డాక్టర్ బింధు మీనన్ ను ఇతర వైద్యులు కూడా ఆదర్శంగా తీసుకుని సొంత లాభం కొంత వదులుకొని, పొరుగు వారికి సాయపడేలా ముందుకు సాగాలన్నారు. ఆమె చేస్తున్న ఉచిత వైద్య సేవలే ఆమెను అంతర్జాతీయ స్థాయిలో నెలబెట్టాయని ప్రశంసించారు.అనంతరం డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బింధు మీనన్ మాట్లాడారు. నరాలకు సంబంధించిన సమస్యలు, వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటూ నరాల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. ప్రధానంగా నిరుపేదలకు వారు నివాసం ఉండే ప్రదేశంలోనే ఉచిత న్యూరాలజీ వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ఫౌండేషన్ పనిచేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో 250 ఉచిత ఆరోగ్య శిబిరాలు, 248 అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. ఎక్కడా లేని విధంగా న్యూరాలజీ ఆన్ వీల్స్ పేరుతో తనతో పాటూ నిపుణులైన ఇతర వైద్యులను కూడా నేరుగా రోగుల ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య సేవలను అందించామని డాక్టర్ బింధు మీనన్ గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కూడా ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా స్ట్రోక్ ఎపిలెప్సీ, మైగ్రేన్ రోగుల కోసం న్యూరాలాజికల్ మొబైల్ యాప్ లను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు పేర్కొన్నారు. నిరుపేద రోగులకు ఆరోగ్య భరోసాను ఇస్తూ డాక్టర్ బింధు మీనన్ ఫౌండేషన్ నిరంత రాయంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు. న్యూరాలజీ సమస్యలు, రోగాలతో బాధపడే నిరుపేదలకు ఉచిత వైద్యం అందాలనే సంకల్పంతో తనను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ ఛైర్మెన్ కె ఎస్ ఆర్ నంబియార్, వైస్ ఛైర్మెన్ భార్గవి నంబియార్‌లకు డాక్టర్ బింధు మీనన్ కతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రులకు చిన్నారి అప్పగింత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు బీచ్ వద్ద వేలంగిణీమాత తిరుణాలలో చాన్నిరి ఆదివారం తప్పిపోయింది. తల్లిదండ్రుల నుంచి ఈ చిన్నారి పొరపాటున తప్పి పోయాడు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల కోసం రోధిస్తున్యన ఆ చిన్నారిని శాంతి భద్రతల పర్యవేక్షణ పర్యవేక్ష ణలో భాగంగా బీచ్‌కు వచ్చిన కష్ణపట్నం సిఐ రవి నా యక్ గమనించారు. ఈ మేరకు తప్పిపోయిన చిన్నారి గురించి వాకబు చేయగా నాయుడుపేట కు చెందిన వాడుగా గుర్తించారు. బాలుడిని సిఐ రవి నాయక్ తల్లిదండ్రులకు అప్పగించారు. సీఐ రవి నాయక్‌కు ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. . పోలీసుల చొరవను ప్రశంసించారు. సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతలు పటిష్టం గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీచ్ వద్ద తగిన జాగ్రత్త లు తీసుకోవడంతో పాటు 8 మంది ఎస్‌ఐలు, ఒక స్పెష ల్ ప్రొటెక్షన్, 50 మంది పోలీసులు బందోబస్తుతో పట్టిష్ట చ ర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తోటపల్లిగూడూరు ఎస్‌ఐ వీరేంద్ర బాబు పోలీసులు పాల్గొన్నారు.



తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

ఎంఎల్‌ఎ ఇంటూరిని కలిసిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'ని కలిసిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈనెల 5వ తేదీన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల విశేషాలను తెలియజేసి మెమొంటోను అందజే శారు. పాఠశాలల ప్రతినిధులు ఘట్టమనేని హరిబాబు, రామారావు, శివరామయ్య, శ్రీను, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న నాయకులు

మహిళలకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి -కోవూరు

మహిళలకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్.మస్తాన్ బీ పేర్కొన్నారు. ఆదివారం 53వ డివిజన్ సిపిఎం మహిళా శాఖ మహాసభ సందర్భంగా వెంకటేశ్వరపురం సెంటర్ సిపిఎం ఆఫీస్ వద్ద అరుణ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 53, 54 డివిజన్‌లలో ప్రభుత్వ బ్యాంక్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఆ సమస్యకు పరిష్కారం చూపే వరకు భవిష్యత్తులో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. గాంధీ గిరిజన కాలనీ నుండి వెంకటేశ్వరపురం సెంటర్‌కు వచ్చేందుకు అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ఉపాధి పెంచాలని కోరారు. 53వ డివిజన్‌లో మహిళల సమస్యలపై మహాసభలలో చర్చ జరిపి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. నగర కమిటీ సభ్యులు కత్తి పద్మ మాట్లాడుతూ సిపిఎం 53వ డివిజన్ మహిళా శాఖ మహాసభ సందర్భంగా గడచిన మూడు సంవత్సరాల కాలంలో 53వ డివిజన్ మహిళల్లో సమస్యలపై ప్రజానికంలో పనిచేసిన అనేక కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించామన్నారు. మహిళల్లో అనేక సమస్యలపై ఈ కాలంలో పనిచేశామన్నారు. వరదలు సంభవించిన సందర్భంలో వెంకటేశ్వరపురంలో వేలాది మందికి సిపిఎం భోజన వసతి కల్పించిందని, ఆ కార్యక్రమంలో మహిళలు ముందుండి పని చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గాంధీ గిరిజన కాలనీ నుండి వెంకటేశ్వరపురం వెళ్లేందుకు అండర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళలకు సరైన ఉపాధి లేక వందలాదిమంది చిన్నచిన్న కూలి పనులకు వెళ్తున్నారని తెలిపారు. చాలీచాలనీ కూలీలతో పస్తులతో జీవితాలు గడుపుతున్నారన్నారు. ఈ మహాసభల్లో 53వ డివిజన్ మహిళా కార్యదర్శిగా ఎన్ మంజులను ఎంపిక చేస్తూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సిపిఎం నెల్లూరు నగర మహాసభలు అక్టోబర్ 20-21 తేదీలలో 15వ డివిజన్ బాలాజీ నగర్‌లో జరుగుతాయని ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, బిపి నరసింహ, శాఖ కార్యదర్శి షేక్ మహమ్మద్, స్థానిక నాయకులు ఎన్.మంజుల, షేక్ షకీల, వి లక్ష్మి, విజయ, పద్మ, ఖాదరమ్మ, నాగేశ్వరమ్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : సిపిఎం ఉలవపాడు మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు ఎస్.డి. గౌస్ బాషా అధ్యక్షతన వరిగచేను సంఘం లోని కొమరగిరి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నిర్వహించారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. 12వ తేదీ నుండి ఉలవపాడు మండలంలో అన్నిశాఖల మహాసభలు ప్రారంభం కానున్నాయని, 12వ తేదీన ఉలవపాడులోని రెండు శాఖల మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడేళ్లుగా ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ సమస్యలపై ఎలాంటి కృషి నిర్వహించామో సమీక్షించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని జివిబి కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఏ విధంగా స్పందించాలో మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. మండల కమిటీ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్లు, ఏలూరి నాగార్జున, కె.శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సంగం మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుచ్చిరెడ్డిపాలెం టోల్‌గేట్ సమీపంలో పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. మట్టి తరలిస్తున్నారని సమాచారం అందగా టోల్ గేట్ దగ్గర కాపు కాసి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-కోవూరు

పోతిరెడ్డిపాళెం వద్ద ఉన్న వారాహి ఫ్యామిలీ డాబాలో సామగ్రిని దొంగిలించిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు వివరాల మేరకు.. నెల్లూరు రంగనాయకుల పేటకు చెందిన షేక్ సుబహాన్, వేంకటేశ్వర పురం భగత్‌సింగ్ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ సమద్, షేక్ అబ్దుల్ వాహిద్ చెడు వ్యసనాలకు బానిసలై రాత్రి సమయాల్లో మోటార్ సైకిళ్లను చోరీ చేసి వాటిని ఉపయోగించే వారన్నారు. ఆ మేరకు కోవూరు పరిధిలో ఉన్న పోతిరెడ్డిపాలెం వద్ద మూసివేసి ఉన్న వారాహి ఫ్యామిలీ దాబాకు రాత్రి సమయంలో కన్నం వేసి అందులో ఉన్న ఏసీ, ఫ్యాన్‌లు, మైక్రో ఓవెన్, ఇన్వర్టర్, బ్యాటరీ, సీసీ కెమెరాలు, వంటగది సామాన్లను దొంగిలించారు. డాబా యజమాని ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసుని నమోదు చేసి తరువాత కోవూరు సిఐ వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు ఎస్ఐ వై.రంగనాథ్ గౌడ్ తన సిబ్బందితో కలసి చాకచక్యంగా దొంగలను పట్టుకుని వారి వద్ద నుండి పైన తెలిపిన వస్తువులను, 4 మోటార్ సైకిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

రూ.2లక్షల ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి -వరికుంటపాడు

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 లక్షల చెక్కును ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు తూర్పు రొంపిదొడ్ల సర్పంచ్ కూండ్ల నాగేశ్వరి, లక్ష్మి నరసయ్య తనయుడు డాక్టర్ అశోక్ చౌదరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులగా విజయవాడ ప్రాంతంలో వరదలతో అతలాకూతలమై తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న ప్రజలను ఆదుకునేందుకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు తన వంతుగా రూ.2 లక్షలను విజయవాడ అతిథి గృహంలో శనివారం అందజేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మారినేని రామకృష్ణ, మల్లంపాటి నాగరాజు, చల్ల నాగయ్య, బ్రాహ్మయ్య, పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు అనంతరాయని యేనిలో గిరిజనుల తాగునీటి కష్టాలను దూరం చేసేందుకు తమ ట్రస్టు ద్వారా సాంబశివ జల ప్రవాహం ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సాంబశివా ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ఆదివారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజనులకు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పలువురు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వర్షాకాల సమయంలో ఈ ప్రాంతానికి తాగునీటిని అందించేందుకు ట్రాక్టర్లు, ఆటోలు సైతం అందుబాటులోకి రావని ఈ ప్రాంత ప్రజలు తెలపడంతో తమ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో భాగంగా తెలిపారని సాంబశివ జల ప్రవాహం అనే పేరుతో వాటర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో ఇక్కడ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని, ఈ ప్లాంట్ నిర్మాణాన్ని త్వరితగతిన

భూమిపూజ చేస్తున్న దృశ్యం

పూర్తి చేసి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నిత్యాన్నదాతగా పేరు గడించిన కంచి పరమేశ్వరరెడ్డి మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ ఆపన్నులకు అండగా నిలుస్తున్నారని, అనేకాక విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తూ విద్యాభివృద్ధికి తమవంతు ప్రోత్సాహం అందిస్తూ విద్యాదాతగా మారారని, ప్రస్తుతం ఈ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు దేవుడయ్యారని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు, మాజీ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, వైస్‌చైర్మన్ సర్దార్, యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, మాజీ సర్పంచ్ రావిరెడ్డి మోహన్ రెడ్డి, చెర్లో శ్రీనివాసులరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు వేళ్ల సుజాత, ట్రస్టు సభ్యులు కెవి శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్ రెడ్డి, వందిపాటి సుధాకర్ రెడ్డి, పెంచలరెడ్డి, పేల్లారు వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

జెవివి 17వ వార్షిక మహాసభ

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పడుగుపాడు పంచాయతీ పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో జెవివి జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మహాసభను రాష్ట్ర జెవివి ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పుకోసం, సమసమాజ నిర్మాణం కోసం, మరో నూతన ప్రపంచ ఆవిర్భావం కోసం ప్రజాసైన్స్ ఉద్యమంలో కలిసి నడుద్దాం.. పిడికిలి బిగిద్దాం.. అని పిలుపునిచ్చారు.

నగదు అందజేస్తున్న దృశ్యం

మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని పలు గ్రామాల వినాయక కమిటీలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తన ఫౌండేషన్ సభ్యులతో నగదును అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు రంతూజానీ టిడిపి నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆశీస్సులతో గ్రామాలలో ప్రజలు ఆనందంగా వినాయక చవితిని జరుపుకునేందుకు నగదును అందజేశారు. సమాజ శ్రేయస్సు కోసం గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు మన ఫౌండేషన్‌తో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే వినాయక చవితికి చందాలుగా ఈ నగదును అందించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా మరెన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఈ గణేష్ పండుగ ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని మన ఫౌండేషన్ అధినేత వెంకటరెడ్డి కోరారన్నారు. అనంతరం ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా మన్నేటి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు ఉండాలని రెండో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు గాజుల బాబు, టిడిపి నాయకులు మాభాషా, మట్ల రామయ్య, లక్ష్మయ్య, అంకయ్య, ఖాన్ సా, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

పర్యవరణాన్ని కాపాడుకుందాం..

ప్రజాశక్తి-బిట్రగుంట

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించడం పర్యావరణాన్ని కాపాడుదామని రామస్వామి పాలెం సీనియర్ నాయకులు లేళ్లపల్లి వెంకట కిషోర్ బాబు పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి సహకారంతో శనివారం బోగోలు మండలం రామస్వామి పాలెం గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మట్టి వినాయక విగ్రహాలను టిడిపి సీనియర్ నాయకులు పొంతగాని శివకోటయ్య, దాన్యాసి శ్రీధర్, దార మాలకొండయ్య, లేళ్లపల్లి వెంకట కిషోర్, గడ్డం చెన్నకేశవర్లు, లేళ్లపల్లి నాగేశ్వరరావులు గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను వాడటం వల్ల సముద్రం, నదులు, చెరువులు, గుంతలలోని నీరు కలుషితం కాకుండా ఉంటుందని, పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా గ్రామస్తులకు అందించామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పల్లిపాడు క్రాస్ రోడ్డు సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి చెట్లలోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కడప జిల్లా ప్రొద్దటూరు నుండి ఇనుపకంచేకు వాడే నాపరాళ్లు లోడుతో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లో 5మంది కూలీలు ఉండగా ముగ్గురికి గాయాలయ్యాయి. క్షత గాత్రులను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

వాడవాడలా కొలువైన గణేష్ విగ్రహాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో, మండలం లోని పలు గ్రామాలలో వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రజలు ఉదయాన్నే లేచి సాంప్రదాయ దుస్తుల్లో వినాయక ప్రతిమలకు ఇళ్లలో ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ ఇంటి వద్ద మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహించారు. అదేవిధంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు కూడళ్లలో వినాయకమండపాలను ఏర్పాటు చేసి అందరూ గణనాథులను కొలువుదీర్చారు. ఆత్మకూరు జెఆర్‌పేట ఎక్స్‌టెన్షన్ ఏరియాలో వినాయక మండపం వద్ద పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి దంపతులు, ఆత్మకూరు సిఐ గంగాధర్ దంపతులు, డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ ప్రణీత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కుమార్ తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద మూడు రోజులపాటు ఉత్సవాలలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం, హాస్య నాటికలు తదితరాలు ఏర్పాటు చేయడంతో కోలాహల వాతావరణంలో జరిగాయి.

మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డు అరుంధతీయవాడ వద్ద వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్, సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ జిలానీబాషా తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలోని పిడుగు రంగయ్య వీధి, జెఆర్‌పేట, జ్యోతినగర్, బిసి కాలనీ, నెల్లూరుపాళెం, ఎల్ఆర్ పల్లి, పంటవీధి, తోటవీధి, రజక వీధి, నాగేంద్రపురంలలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కులమతాలకు అతీతంగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా హిందూ సోదరులు ముస్లిములకు ఇంటి పిలిచి పిండి వంటలు ఏర్పాటు చేసి పండుగను జరుపుకున్నారు. ఆదివారం పలు వినాయకుని విగ్రహాల వద్ద ఉట్టి మహోత్సవాలను ఏర్పాటు చేశారు.

గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, సురేంద్ర రెడ్డి, సి.వి.రెడ్డి, వెంకట రెడ్డి, రవీంద్ర కుమార్, మాల్యాద్రి రెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వరరావు, అయ్యన్న, వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకటరమణ, కాజారెడ్డి పాల్గొన్నారు. వినాయకుడి విగ్రహాన్ని రాపూరు శ్రీధర్ రెడ్డి దంపతులు సమర్పించారు. అన్న ప్రసాద కార్యక్రమాన్ని చెరుకూరి సింహాద్రి ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు ఉత్సవాలలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం, హాస్య నాటికలు మొదలగు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మండపాల్లో కొలువైన ఘణనాథుడికి భక్తులు విశేష పూజలు దూపదీప నైవేద్యాలు అందించారు. మండపాలను విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అనంతరం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపి ఎల్లవేళలా గణనాథుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.


దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దగదర్తి మండలంలోని పలు పంచాయతీల్లో ఏర్పాటు చేసిన గణేశుడి ఆదివారం ఎంఎల్ఎ కావ్య కష్ణారెడ్డి దర్శించుకున్నారు. మండలంలోని ఊచగుంటపాలెం, చవటపుత్తెడు, తడకలూరు, శ్రీరామాపురం గ్రామ పంచాయతీల్లో పర్యటించి వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆయా గ్రామాల పరిధిలోని ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని నియోజకవర్గ పరిధిలో గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలుగా జరుపుకుంటున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ సంతోషంగా ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని గణేషుడిని ప్రార్థించామన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలోని చాముండేశ్వరీ ఆలయం దగ్గర వినాయక చవితి వేడుకలలో కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 20యేళ్లగా చాముండేశ్వరి ఆలయం దగ్గర వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇక్కడి వారందరూ వినాయకుని పూజించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, ఉసురుపాటి ప్రసాద్, తాళ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోనే జె.ఆర్.పేట ఎక్స్‌టెన్షన్ ఏరియాలో శనివారం నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో ఆత్మకూరు సిఐ గంగాధర్ దంపతులు, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి దంపతులు, స్థానిక డాక్టర్లు జాగర్లమూడి ప్రణీత్, డాక్టర్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో శనివారం నుంచి వేడుకలు ప్రారంభమయ్యాయి. రెండవ రోజు ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోత్ర నామాలతో పూజలు చేయించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు, మహిళలు ఉత్సాహంగా పూజలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తోడుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి పూజలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పాల్గొన్నారు. ఆయనవెంట ముజే లక్ష్మీనారాయణ, వెంగళరావు, నాగేంద్ర, నాగేశ్వరరావు ఉన్నారు.

వరికుంటపాడులో..

నిర్వాహకులే బాధ్యత వహించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వినాయక చవితి వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులే బాధ్యత వహించాలని డిఎస్‌పి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వినాయక చవితి నిమజ్జనం ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భక్తి శ్రద్ధలతో పండగను జరుపుకోవాలన్నారు. ఇతరులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా ముందుగా జగ్రత్త పడాలని అందుకు పోలీసులకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలన్నారు. నిమజ్జనం సమయం ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. హారతి, లైటింగ్ ల్యాంప్స్, విద్యుత్ ఉపకరణాలు కారణంగా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని మైకులు స్పీకర్లు మాత్రమే పెట్టుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరైన అందుబాటులో

మాట్లాడుతున్న డిఎస్‌పి వేణుగోపాల్

ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని, మద్యం సేవించరాదన్నారు. ఉదయం, సాయంత్రం పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని వారికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ రావు, ఎస్ఐ జిలాని, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

పల్లిపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

వినాయక చవితి సందర్భంగా కోడూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం మండలం ఎగువ పల్లిపాలెంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు కార్యనిర్వాహకులకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉక్కా శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, శ్రీనివాసమూర్తి, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం

ఆరోగ్య కేంద్రంలో అందని వేతనాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆరు నెలలు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి కుటుంబాలు పోషించుకునే స్థితి లేక పస్తులు పడుకొనే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రతినెలా రూ.16వేలు జీతం అందాల్సి ఉండగా రూ.12వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. గత మూడేళ్లుగా పిఎఫ్, ఇఎస్ఐ నగదు ఇవ్వడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులకు అండగా ఉండాలని కోరారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 6వ అదనపు జిల్లా జడ్జి కమ్ ఫ్యామిలీ జడ్జ్, నెల్లూరు వారి కోర్టులో

G.O.P.No. 515 / 2024

(In the matter of the estate of minor by names **1. THOTA BRIJJ BHAVITH,** S/o **THOTA MALLIKARJUNA,** aged about 7 years, **2. THOATA LAKSHMI NAVYASRI,** D/o **THOTA MALLIKARJUNA,** hindu aged about 12 years, all are residing at Devisettypalli Village, Seetharamapuram Mandal, SPSR Nellore district.

1. Thota Ramaiah, S/o **Narasimhulu,**
Agriculturist, R/o Devisettypalli Village,
Seetharamapuram Mandal,
SPSR Nellore District. ... Petitioner

Vs

Nil ... Respondent

జనరల్ నోటీసు

పై నెంబరు పిటిషనరకు, మనవడు మరియు మనవరాలు **BRIJ BHAVITH,** S/o Late **THOTA MALLIKARJUNA** మరియు **THOTA LAKSHMI NAVYASRI,** D/o Late **THOTA MALLIKARJUNA** మైనరులు అయినందున, వారి యొక్క బాగోగులు మరియు వారికి సంబంధించిన అన్నీ రకాల వ్యవహారాలు చూసుకొనుటకు 1వ పిటీషనర్‌ను గార్డియన్‌గా నియమించమని కోరుతూ పై తెలిపిన పిటిషనర్ పై తెలిపిన కోర్టులో **G.O.P.No.515/2024** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల **తేది: 01-10-2024 దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Shaik Altaff, B.A., L.L.B.,
Patan Subha Ali, B.A., L.L.B.,
Bellamkonda Ashok, M.A., L.L.B.,
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.